www.pengundailynews.com

# పెన్ గన్

తెలుగు దిన పత్రిక




Published from : Hyderabad | హైదరాబాద్ | సంపుటి :10 | సంచిక :164 | శుక్రవారం 17 జనవరి 2025 | పేజీలు :04 | వెల : 5.00

వారం వర్జ్యం:

సంకష్టహర చతుర్థి

శుక్రవారం, సూర్యోదయం: 6.49, సూర్యాస్తమయం: 6.03, శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంత ఋతువు, పుష్యమాసం, కృష్ణపక్షం, చవితి: తె.5.08, సంకష్టహర చతుర్థి, మఘ: ప.1.09, వర్జ్యం: రా.9.45ల 11.28కు, రాహుకాలం: ఉ.10.30ల 12.00కు, యమగండ కాలం: ప.3.00ల 4.30కు, దుర్ముహూర్తం: ఉ.9.04ల 9.49కు, పునః ప.12.48 1.33కు.



మూడు కోరికలు రెండు తీరాయి

సైన్మాలో..

## చలికాలం

| కనిష్ఠం' గరిష్ఠం | | |
|---|---|---|
| కొత్తగూడెం | 12.0 | 30.0 |
| ఆసిఫాబాద్ | 13.3 | 30.3 |
| ములుగుజి | 13.7 | 28.4 |
| రంగారెడ్డి | 14.1 | 30.3 |
| భూపాలపల్లి | 14.3 | 28.4 |
| ఖమ్మం | 14.4 | 31.2 |
| వరంగల్ | 14.5 | 27.5 |
| మహబూబాబాద్ | 14.9 | 30.2 |
| నల్లగొండ | 15.0 | 29.0 |
| భువనగిరిజి | 15.1 | 30.0 |

## కోడిగుడ్ల ధరలు

హోల్ సేల్ / రిటైల్ 5.50

హైదరాబాద్ 490-00

వరంగల్ 492-00

డజను గుడ్లు రూ.72-00



## బులియన్ ధరలు



హైదరాబాద్

(24క్యారెట్లు) 80,070

(22క్యారెట్లు) 73,400

**వెండి** (కేజీ)

హైదరాబాద్

1,01,000



## కొంటె కోణం



పక్కింటావిడ నీ నెక్లెస్ పోగొట్టిందని బాధపడకు.. చెప్పనా!.. అది రోల్డ్ గోల్డ్‌ది



# రాష్ట్రానికి నిధులివ్వండి

**తెలంగాణ ప్రాజెక్టులకు అటవీ అనుమతులు జారీ చేయండి**

- కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ కు సీఎం రేవంత్ రెడ్డి వినతి
- ఆర్టీసీ బస్సులను 'ఈ-మోడల్'లోకి మార్చేందుకు సహకరించండి
- కేంద్ర మంత్రి కుమారస్వామిని కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

న్యూ ఢిల్లీ ,జనవరి 17 ( పెన్ గన్ న్యూస్ ) : తెలంగాణలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు అటవీ, పర్యావరణ శాఖ వెంటనే అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ కి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని ఇందిరా పర్యావరణ్ భవన్‌లో ముఖ్యమంత్రి గారు కేంద్ర మంత్రి ని కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను నివేదించారు. కేంద్ర అటవీ శాఖ అనుమతులు రాకపోవడంతో తెలంగాణ వ్యాప్తంగా 161 ప్రాజెక్టులు నిలిచిపోయాయని వివరించారు. 38 ప్రాజెక్టులకు వన్యప్రాణి సంరక్షణ చట్టాల పరమైన అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణం అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి గారు కోరారు. ఈ ప్రాజెక్టుల్లో అత్యధికం రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నాయని కేంద్ర మంత్రికి తెలియజేశారు. అనుమతులు రాకపోవడంతో జాతీయ రహదారులు, ఏజెన్సీ ప్రాంతాల్లో టవర్ల నిర్మాణం, పీఎంజీఎస్‌వై, పొరుగు రాష్ట్రాలను అనుసంధానించే రహదారుల నిర్మాణ పనులు నిలిచిపోయాయని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతుల మంజూరు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఎంపీ పోరిక బలరాం నాయక్ , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

# ఎలక్ట్రిక్ మోడల్లోకి ఆర్టిసి బస్సులు



**- మార్చేందుకు సహకరించండి అభివృద్ధి పనులకు అటవీశాఖ అనుమతులివ్వండి కేంద్ర మంత్రులు కుమారస్వామి, భూపేందర్ యాదవ్ కు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వినతి**

హైదరాబాద్,జనవరి 17 ( పెన్ గన్ న్యూస్ ) : హైదరాబాద్ నగరంలోని వంద శాతం బస్సులను ఎలక్ట్రిక్ (ఈ మోడల్) మోడ ల్లోకి మార్చేందుకు సహకరించాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ఆయన కార్యాలయంలో సిఎం గురువారం సాయంత్రం భేటీ అయ్యారు. పిఎం ఈడ్రైవ్ పథకం కింద జిసిసి పద్ధతిలో బస్సులు కేటాయించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపా దనలు పంపినట్లు కేంద్ర మంత్రికి సిఎం రేవంత్రెడ్డి తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు ఎలక్ట్రిక్ కిట్ అమర్చి రిట్రో ఫిట్మెంట్ పద్ధతిలో - తరువాయి 2 లో..

# ఆర్‌బిఐ నిబంధనలు పాటించరా?

**- ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కెటిఆర్ను ప్రశ్నించిన ఇడి - ఫెమా, మనీలాండరింగ్ చట్టాల ఉల్లంఘనపైనే ప్రశ్నల వర్షం - ఏడు గంటల పాటు మాజీమంత్రిని విచారించిన దర్యాప్తు సంస్థ**



హైదరాబాద్,జనవరి 17 ( పెన్ గన్ న్యూస్ ) : ఫార్ములా ఈ కార్ రేస్లో విదేశీ సంస్థకు నిధులు బదిలీ చేసే సమయంలో ఆర్బిఐ నిబంధనలు ఎందుకు పాటించలేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ను డైరెక్టరేట్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ (ఇడి) అధికారులు ప్రశ్నించారు. సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో (ఇడి) అధికారులు కెటిఆర్ను ఏడు గంటల పాటు ప్రశ్నించారు. ఫార్ములా ఇకార్ రేస్ నిర్వాహకులైన లండన్కు చెందిన ఫార్మూల ఇఆపరేషన్స్ లిమిటెడ్ (ఎస్ఇఒ) సంస్థకు ఆర్బిఐకి సమాచారం లేకుండా నారాయణగూడలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లో ఉన్న హెచ్ఎండిఎ ఖాతా నుంచి రూ. 45.71 కోట్లు ఎందుకు బదిలీ చేశారనే విషయంపై పలు మార్లు కెటిఆర్ను ఇడి అధికారులు అడిగి తెలుసుకున్నారు. కెటిఆర్ ఆదేశాల మేరకే తాము ఎస్ఇఒకు హెచ్ఎండిఎ నుంచి నిధులు బదిలీ చేశామని అప్పటి మున్సిపల్ శాఖ కార్యదర్శిగా ఉన్న ఐఎఎస్ అధికారి అరవిందుకుమార్ ఇడికి ఇచ్చిన వాంగ్మూలాన్ని కూడా కెటిఆర్ తో అడిగి తెలుసుకు న్నారు. అరవిందుకుమార్ తో జరిపిన వాట్సాప్ చాటింగ్ని కూడా ఇడి అధికారులు కూపి లాగారు. విదేశీ సంస్థకు రూ.45.71 కోట్లు బదిలీ చేసినందుకు హెచ్ఎండిఎకు ఇన్క మ్యాక్స్ - తరువాయి 2 లో..

# బీదర్ దొంగల బీభత్సం

**- పట్టపగలు ఏటీఎం డబ్బులు చోరీ - నగదు పెట్టే సిబ్బందిపై కాల్పులు - ఒకరు మృతి.. మరొకరికి తీవ్రగాయాలు**

సంగారెడ్డి,జనవరి 17 ( పెన్ గన్ న్యూస్ ) : తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఉన్న బీదర్ పట్టణంలో పట్టపగలు ఏటీఎంలో డబ్బులు పెడుతుండగా గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరిపి నగదుతో పరారయ్యారు. బ్యాంక్ సిబ్బందిపై కాల్పులు జరిపి నగదు తీసుకొని పారిపోగా, కాల్పుల్లో ఒక్కరు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన వ్యక్తి పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది. వెంటనే బీదర్ పోలీసులు రంగంలోకి దిగి కాల్పులు జరిపిన వారికోసం వేట ప్రారంభించారు. ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ పై వచ్చి ఆకస్మికంగా బ్యాంకు సిబ్బందిపై కాలపులు జరిపి డబ్బులతో పారిపోయారని పోలీసులు తెలిపారు.



# ఎలక్ట్రిక్ మోడల్లోకి ఆర్టిసి బస్సులు

అవకాశం ఉన్న విషయాన్ని కేంద్ర మంత్రి కుమార స్వామి హైదరాబాద్కు కేంద్ర ప్రభుత్వం కేటాయించే 2,800 బస్సులను జిసిసితో పాటు రిట్రో ఫిట్మెంట్ మోడల్ కింద కేటాయించాలని కేంద్ర మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమక్కు మార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ, మహబూబాబాద్ ఎంపిలు రఘువీర్ రెడ్డి, బలరాం నాయక్, ముఖ్య మంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ఆర్ అండ్ బిప్రత్యేక ప్రధాన కార్య దర్శి వికాస్ రాజ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివా సరాజు, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు న్నారు. ఇదిలా ఉండగా కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆయన కార్యాలయంలో గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై ఆయనతో చర్చించారు. అభివృద్ధి పనులకు అటవీశాఖ అనుమతులు మంజూరు చేయండి తెలంగాణలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు అటవీ, పర్యావరణ శాఖ అనుమతులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్కు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి గురు వారం సాయంత్రం కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి, కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీని వాస వర్మలను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలు, సమస్య లపై చర్చించారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ మంత్రిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపి బలరామ్నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, సిఎం ప్రధాన కార్య దర్శి వి.శేషాద్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాస రాజు, పిసిసిఎఫ్ డొబ్రియల్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులున్నారు. తెలంగాణాలో రహదారుల నిర్మాణా లకు అటవీ శాఖ అనుమతులకు సంబంధించిన పలు అంశాలను ముఖ్య మంత్రి రేవంత్రెడ్డి ఇందిరా పర్యావరణ్ భవన్లో కేంద్ర అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. అటవీ శాఖ అనుమ తులు రాకపోవడంతో తెలంగాణ వ్యాప్తంగా 161 ప్రాజెక్టులు నిలిచిపో యాయని సిఎం వివరించారు. 38 ప్రాజెక్టులకు వన్యప్రాణి సంరక్షణ చట్టాలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సిఎం కేంద్ర మంత్రిని కోరారు. ఈ ప్రాజెక్టుల్లో అత్యధికం రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నాయని కేంద్ర మంత్రికి సిఎం రేవంత్రెడ్డి తెలియజేశారు. అనుమతులు రాకపోవడంతో జాతీయ రహదారులు, ఏజెన్సీ ప్రాంతాల్లో టవర్ల నిర్మాణం, పిఎంజిఎస్, పొరుగు రాష్ట్రాలను అనుసంధానించే రహదారుల నిర్మాణ పనులు నిలిచి పోయాయని కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్కు సిఎం రేవంత్రెడ్డి వివ రించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతుల విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి సిఎం తీసుకెళ్లారు. వివిధ పనులకు వెంటనే అనుమ తులు మంజూరు

# ఆర్బిఐ నిబంధనలు పాటించరా?

75 వేల 404 రూపాయల ఫైన్ వేసింది. దీంతో పాటు వివిధ ఫీజుల రూపంలో ఫెడరేషన్ ఇంటర్నేషనల్ ఆటోమొబైల్, ఫెడరేషన్ ఆఫ్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్స్ ఆఫ్ ఇండియాకు మరో కోటి 10 లక్షల 51 వేల 14 రూపాయలను హెచ్ ఎండిఎ చెల్లించింది. ఇట్ల ఫార్ముల ఈ రేస్ సీజన్ 10 కోసం మొత్తంగా 54 కోట్ల 88 లక్షల 87 వేల 43 రూపాయలను హెచ్ఎండిఎ చెల్లింపులు జరిపింది. హెచ్ఎండిఎ రూల్స్ ప్రకారం రూ. 10 కోట్ల కంటే ఎక్కువ చెల్లింపులు చేయాలంటే ప్రభుత్వం, ఆర్థిక శాఖ అనుమతి తప్పనిసరి. అయితే ఈ మొత్తం ఉదంతంలో ప్రెవెన్షన్ ఆఫ్ మనీ లాండ రింగ్ యాక్ట్ 2002 (పిఎంఎల్ఎ), ఫారన్ ఎక్స్ఛేంజీ మేనేజిమెంట్ యాక్ట్ 1999 ఫెమా) ఉల్లంఘనలు జరిగినట్లు స్పష్టంగా తెలుస్తుందని కెటిఆర్ అందుకు బాధ్యుడా కాదా అని ఇడి ప్రశ్నించింది. ఇడి సుమారు 30 నుంచి 35 ప్రశ్నలు కెటిఆర్పై సందించింది. పలు ప్రశ్నలకు గుర్తు లేదని, తనకు తెలియదని దాటవేసినట్లు తెలిసింది. విచారణలో కెటిఆర్ వెల్లడించిన అంశాలను ఇడి అధికారులు రికార్డు చేశారు. ఇందులోని అంశాలను మరో సారి రుడీ చేసుకునేందుకు ఈ కేసులో నిందితులుగా ఉన్న అరవిందుకుమార్, బిఎల్ఎన్ రెడ్డిలను ఇడి మరోసారి విచారించే అవకాశాలు కూడా ఉన్నాయని తెలుస్తుంది. ఇడి కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎంఎల్ఎల అరెస్టు...హైదరాబాద్ లోని ఇడి కార్యాలయం వద్దకు బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, నేతలు పెద్ద ఎత్తున చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఇడి కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కెటిఆర్ విచారణ నేపథ్యంలో అక్కడకు వచ్చిన ఎంఎ 7 మాగంటి గోపీనాథ్ను, మాజీ ఎంఎల్ఎ బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ఇడి ఆఫీస్ నుంచి వెళ్లిపోవాలని పోలీసులు సూచించారు. ఎంతకీ వినకపోవడంతో వారిని అరెస్ట్ చేశారు. అంతేకాదు.. ఇడి ఆఫీస్ వైపు వచ్చే వాహనాలను దారి మళ్లించారు. లై డిటెక్టర్ పరీక్షనిర్వహణకు సిద్ధమా:కెటిఆర్ 'రేవంత్ రెడ్డి నీకు ధైర్యం ఉంటే లై డిటెక్టర్ పరీక్షకు ముందుకు రా..నీకు ధైర్యం ఉంటే వెంటనే నిర్ణయం తీసుకో.. డేట్, టైం, ప్లేస్ నువ్వే చెప్పు.. నేను వస్తా" అని ఇడి విచా రణ అనంతరం కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఈ విచారణకు దాదా పుగా రూ.10 కోట్లు ఖర్చు అవుతుంది.. అందుకే రేవంత్ రెడ్డికి నేను ఒకమాట చెప్తున్నా.. మీరు మీ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా.. మీ మీద ఎసిబి, ఇది కేసులు అయ్యాయి కాబట్టి నా మీద కూడా అవే కేసులు బనాయించావు అని అన్నారు. ఈ వృధా అవుతున్న రూ.10 కోట్ల ప్రజా ధనంతో ఇంకా 500 మందికి రుణమాఫీ చేయొచ్చు.. అందుకే డబ్బులు వృధాకాకుండా విచారణ సంస్థలను గౌరవించి ఎసిబి, ఇడి విచారణకు హాజరయ్యానన్నారు. రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలను ఏడు గంటల పాటు అడిగి వివరాలు తీసుకున్నాయన్నారు. ఈ రెండు సంస్థలకు ఒక్కటే మాట చెప్పిన. మీరు ఎన్ని సార్లు పిలిచినా వచ్చి సమాధానం చెబుతాను. పూర్తిగా విచా రణకు సహకరిస్తానన్నాను. సంక్రాంతి పండగ సందర్భంగా రేవంత్ రెడ్డికి తాను ఒక ఆఫర్ ఇస్తునాన్నన్నారు.




## ఢిల్లీలోనూ కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని బండి సంజయ్ వ్యాఖ్య



హైదరాబాద్, జనవరి 17 ( పెన్ గన్ న్యూస్ ) : తెలంగాణలో ఇచ్చిన మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ గతంలో హర్యానా, మహారాష్ట్రలలోనూ ఎన్నికలకు వెళ్లి ఓటమి చవి చూసిందని, ఇప్పుడు ఢిల్లీలోనూ ఆ పార్టీకి ఓటమి తప్పదని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ హామీల ప్రచార పోస్టర్ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ పోస్టర్ విడుదలపై బండి సంజయ్ స్పందించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలే ఆ పార్టీ ఓటమికి టిక్కెట్ అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఇచ్చిందని, వాటిని అమలు చేయలేదన్నారు. ఆ హామీలను చూపిస్తూ హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలకు వెళ్లి ఓడిపోయారని విమర్శించారు. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ రేవంత్ రెడ్డి ఇచ్చిన ఘనమైన హామీలు తెలంగాణలో ఇచ్చిన హామీల మాదిరిగా విఫలం కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ బూటకపు ప్రచారాలు, బూటకపు హామీలతో ఢిల్లీ తప్పుదోవ పట్టదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల రూపంలో మరో ఓటమి ఎదురు చూస్తోందన్నారు.

## వికారాబాద్ బస్టాండ్లో వృద్ధురాలిని వదిలి వెళ్లిన కొడుకులు

**- మానవత్వం చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది**



వికారాబాద్,జనవరి 17 ( పెన్ గన్ న్యూస్ ) :అమ్మను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన కన్నబిడ్డలే బస్‌స్టేషన్‌లో వదిలేయడం అమానవీయమని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు. వికారాబాద్ బస్టాండ్‌లో సోమవారం రాత్రి ఓ వృద్ధురాలిని కొడుకులు వదిలేసి వెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన వార్త పత్రికల్లో వచ్చింది. డిపో సిబ్బంది ఆ వృద్ధురాలి పట్ల మానవత్వం చూపించారు. ఆమెకు భోజనం పెట్టించి... పోలీసుల సహకారంతో కొంపల్లి అనాథ ఆశ్రమానికి తరలించారు. ఈ కథనాన్ని ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన సజ్జనార్ స్పందించారు. జీవిత చరమాంకంలో ఆ కన్నపేగుకు కనీసం తోడుగా ఉండలేరా? ఇదేం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. స్వార్థంతో బంధాలు, అనుబంధాలను సమాధి చేస్తూ... ఏం సాధిస్తారని ప్రశ్నించారు. పేగు తెంచుకొని పుట్టిన కొడుకులే తల్లిదండ్రులను పట్టించుకోకుండా కర్కశంగా వ్యవహరించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. రేపు మీ పిల్లలు మిమ్మల్ని ఇలాగే బస్ స్టేషన్‌లో వదిలేసి వెళితే ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండని ప్రశ్నించారు. కన్నవాళ్ల నుంచి ఆస్తులు కావాలి... కానీ కన్నవారు మాత్రం అవసరం లేదనే భావన సమాజానికి శ్రేయస్కరం కాదని హితవు పలికారు. వృద్దురాలి బాధను చూసి చలించిపోయి మానవత్వంతో చేరదీసిన వికారాబాద్ డిపో ఆర్టీసీ సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.



## డాక్టర్ కోటగల్ల శివరామకృష్ణను సన్మానించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



సంగారెడ్డి,జనవరి 17 ( పెన్ గన్ న్యూస్ ) : హత్నూర మండలం షేర్ ఖాన్ పల్లి గ్రామానికి చెందిన కోటగల్ల శివరామకృష్ణ కు ముషీరాబాద్ లోని సిటీ కల్చరల్ ఆడిటోరియం లో ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీవారు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసిన సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఘనంగా సన్మానించారు సందర్భంగా మాట్లాడుతూ శివరామకృష్ణ అణగారిన వర్గాల కోసం చేసిన సేవలు మరియు ఉద్యమ పోరాట ఫలితమే ఈ యొక్క డాక్టరేట్ అవార్డు అని ప్రశంసించారు. శివరామకృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి నాకు డాక్టర్ దక్కినందుకు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నాను అని . శివరామకృష్ణ అన్నారు. నన్ను సన్మానించిన నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో హత్నూర ఎంపీపీ వావిల్ల నర్సింలు, అంబటి అర్జున్ , ముక్కిడి రాములు, ఎంపీటీసీ అగమయ్య సర్పంచ్ లక్ష్మీనారాయణ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ మునిసిపాలిటీ పరిధిలో పెండింగ్ పనులను పూర్తి చేయాలి

**- ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్**




నారాయణఖేడ్,జనవరి 17 ( పెన్ గన్ న్యూస్ ) : మున్సిపాలిటీ పరిధిలోని వార్డులో సీసీ రోడ్ల నిర్మాణ పనులు,మురికి కాలువల, వీధి దీపాలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ మున్సిపల్ కమిషనర్ జె.జెగ్జీవన్ కు పెండింగులో ఉన్న పనులను పూర్తి చేయాలని గురువారం వినతిపత్రం అందజేశారు. ఆయా వార్డులలో పెండింగులో ఉన్న సీసీ రోడ్డు, మురికి కాలువల నిర్మాణ పనులు త్వరగా చేయాలని, ప్రతి వార్డులో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ, నారాయణఖేడ్ మునిసిపాలిటీ పరిధిలోని వార్డులు, కాలనీలు, పారిశుద్ధ్య పనులు, సౌకర్యాలు కల్పించడం లో నారాయణఖేడ్ మునిసిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కొందరు వార్డు కౌన్సిలర్లు విఫలమయ్యారు,అని అన్నారు.

## బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





నారాయణ ఖేడ్ ,జనవరి 17 ( పెన్ గన్ న్యూస్ ) : కల్హేర్ మండలం,మీరు ఖాన్ పేట్ గ్రామం లో నిరుడి రాజవ్వ, నర్సయ్య, లు మార్డి గ్రామానికి చెందిన కసగల్ల సాయవ్వ కుమారుడు ప్రేమ్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపి మనోధైర్యం తెలిపిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితో పాటు మండల పార్టీ అద్యక్షులు రాంసింగ్, మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి మాజీ జిల్లా కో ఆప్షన్ మెంబర్ అలీ, మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనార్ధన్ సార్, కరణం రాజు పటేల్, భూమయ్య భీమయ్య వడ్ల వేంకట్ బొమ్మల రాంలు మెదరి రాజు పందిరి భద్రయ్య తదితరులున్నారు.

# నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలుకు సర్వే షురూ

**- అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు**
**- ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిణి హరి చందన**
**- కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి కంది, సంగారెడ్డి లలో ప్రభుత్వ పథకాల సర్వే పరిశీలించిన ప్రత్యేక అధికారిణి**



సంగారెడ్డి,జనవరి 17 ( పెన్ గన్ న్యూస్ ) : అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, నూతన రేషన్ కార్డులు అందజేయనున్నట్లు సీనియర్ ఐఏఎస్ అధికారి, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిణి హరి చందన అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి కంది మండలం ,చిమ్మాపూర్, సంగారెడ్డి పట్టణంలోని బృందావన్ కాలనీలో రైతు భరోసా, ఇందిరా ఆత్మీయ భరోసా నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి వివిధ పథకాల అమలు కోసం చేపట్టిన సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయడం కోసం సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సర్వే తీరును పరిశీలిస్తూ, ఇంట్లో సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు ఏం జీవనం సాగిస్తారు పొలం ఉందా ఎన్ని ఎకరాలు ఉంది వంటి తదితర వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిణి హరిచందన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సమగ్ర వివరాలను సేకరించాలని సంబంధిత అధికారులకు, సర్వే బృందాలకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. మొదటి విడత లో ఇండ్లు లేని నిరుపేద ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. సర్వే లో ఇలాంటి లోటుపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలు వార్డు సభలలో చర్చించి అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సేకరించిన వివరాలను వెంటదివెంట తప్పులు లేకుండా క్రమపద్ధతిలో రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని, తద్వారా డేటా ఎంట్రీ సమయంలో పొరపాట్లకు అవకాశం ఉండదని అన్నారు. అర్హుల జాబితాల రూపకల్పనలో ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్న బృందాలకు సూచించారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. నేటి నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాలు అసలైన లబ్ధి దారునికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ వేంగంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ సమగ్ర వివరాలను సేకరించాలని, ఆధార్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తులు, సామాజిక ఆర్థిక సర్వే వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సరిచూసుకోవాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి నలా కన్వర్షన్, భూసేకరణ, లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించాలని, భూభారతి (ధరణి) పోర్టల్, గూగుల్ మ్యాప్ ల ఆధారంగా వాస్తవ వివరాలను నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ సంతకం ఉన్న పట్టా పాస్ బుక్కులకు సంబంధించి కూడా సదరు భూములలో పంటలు సాగు చేస్తున్నారా లేదా అన్నది క్రాప్ బుకింగ్ వివరాల ఆధారంగా పరిశీలన చేయాలన్నారు. వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న భూములను ,క్షేత్రస్థాయిలో గుర్తించి పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని, వాటిని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన కుటుంబాలను గుర్తించిన సమయంలో, పాత కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు లేకుండా క్షుణ్ణంగా పరిశీలన జరపాలని అన్నారు. రేషన్ కార్డులలో పేర్ల తొలగింపుతో పాటు కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉన్నందున దరఖాస్తుదారుని కుటుంబంలోని సభ్యులందరి వివరాలను సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను వేగవంతంగా చేపడుతూ, ఈ నెల 20వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ కు వెళ్ళడానికి ముందే ఆయా గ్రామాలలో చాటింపు ద్వారా ప్రజలకు ముందస్తు సమాచారం తెలియజేయాలని అన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలన బృందాల పనితీరును మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓరవీందర్ రెడ్డి , తహసీల్దార్ విజయలక్ష్మి , ఎంపీడీఓ శ్రీనివాస్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .



# 24 మంది ఏ.ఎస్ఐ లకు ఎస్ ఐ లు గా పదోన్నతి

**- పదోన్నతి పొందిన ఎస్ఐ లను అభినందించి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**




సంగారెడ్డి,జనవరి 17 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లాకు చెందిన 24-మంది ఏ.ఎస్ఐ లకు ఎస్ఐ లుగా పదోన్నతి కలిస్తూ మల్టీ జోన్-ఐజి వి.సత్యనారాయణ ఉత్తర్వులు వెలువరిచారని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలకు పైగా పోలీసు శాఖలో విధులు నిర్వహించి, సుధీర్గ సర్వీస్ లో ఎలాంటి రిమార్క్ లేకుండా సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందిన అధికారులందరిని జిల్లా ఎస్పీ అభినందించి, ఎస్ఐ ర్యాంక్ చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత మరింత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణతో నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల ఉన్న నమ్మకాన్ని, గౌరవాన్ని మరింత పెంచే విధంగా చూడాలని, సర్వీసులో మరిన్ని ఉత్తమ సేవలను అందించి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, రోజు వ్యాయామం చేయాలన్నారు. మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఎలాంటి విధులనైనా సమర్ధవంతంగా నిర్వహించగలమని, కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండగలమని అన్నారు. మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి శారీరక శ్రమ, యోగా అవసరమని ఎస్పీ అన్నారు.

## ఆశ్వత్త పత్రంపైన వేసిన బహ్మానందం చిత్రం అతనికి కలిసి బహుకరించిన లీఫ్ ఆర్టిస్ట్ శివ



నారాయణఖేడ్,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : హైదరాబాద్ లోని హాస్య నటుడు బ్రహ్మానందం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఖేడ్ లీఫ్ ఆర్టిస్ట్ ఆశ్వత్త పత్రంపైన శివ వేసిన బహ్మానందం చిత్రం గురువారం బహుకరించడం జరిగింది . అనంతరం బ్రహ్మానందం మాట్లాడుతూ ఇటువంటి లీఫ్ పైన చిత్రాల వేయడం చాలా అరుదైన విషయమని, నా చిత్రానికి నాకు ఇవ్వడం చాలా ఆనందదాయకమని లీఫ్ ఆర్టిస్ట్ శివని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇందులో శివ కుమార్ వడ్ల పవన్, నవీన్, బాలు, దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్ గ్రామములో రైతు భరోసా



సిర్గాపూర్,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : నారాయణఖేడ్ డివిజన్ ఆర్డీఓ అశోక్ చక్రవర్తి,తహసీల్దార్ ఉమా శంకర్ సర్ వ్యవసాయ అధికారి హరికృష్ణ , వ్యవసాయవిస్తరణ అధికారి భాస్కర్ మరియు రెవెన్యూ శాఖ అధికారులు, రాజు రైతు భరోసా పథకంలో భాగంగా వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను రోజు వారీగా మండలంలో అన్ని గ్రామాలను ఈ నెల 20 వ తేదీ వరకు సర్వే చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములను, ఇళ్ల స్థలాలు, పరిశ్రమలు, రోడ్లు, వ్యవసాయం చేయడానికి వీలు కానీ భూములు అయినా గుట్టలు కొండలు రాళ్ల రప్పలు ఉన్న భూములు,లే ఔట్లు, ఇండ్లు కాలనీలు గా మారిన అన్ని రకాల భూములు, మైనింగ్ భూములు అన్ని భూ భారతి పోర్టల్ నుండి వెరిఫికేషన్ చేసుకొని రెవిన్యూ మరియు వ్యవసాయ శాఖల అధర్యంలో బృంధాలుగా సర్వే చేసుకొని ఈ నెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు జరిగే గ్రామ సభలో చెర్చించి రైతు భరోసా పథకం నుండి ప్రభుత్వం ఆదేశాలు ప్రకారం తొలగించడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది.

## బోరంచ లో శ్రీ నల్ల పోచమ్మ గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్



నారాయణఖేడ్,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : మానూర్ మండలం బోరంచ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా గురువారం గ్రామ శివారులో శ్రీ నల్ల పోచమ్మ గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ప్రతి ఏటా ఇలాంటి టోర్న మెంట్లు నిర్వహిస్తూ పండుగ పూట అందరూ కలిసి ఆనందంగా ఆడుకుంటున్నామని నిర్వహకులు జి.నగేష్,ప్రదీప్ ,పాండు,మచ్చేందర్,డి.పందరి, రాజు , బీరప్ప, ప్రశాంత్, ఈరన్న తెలిపారు.అనంతరం గ్రామానికి చెందిన వెంకట్ టీమ్ విన్నర్ గా అదే గ్రామానికి చెందిన అరుణ్ టీమ్ రన్నర్ గా నిలిచారు అని పేర్కొన్నారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ....సంక్రాంతి పండుగకు అందరూ ఒకే చోట కలిసి ఆడుకోవడం తృప్తిగా ఉందన్నారు. మొత్తం 8 టీమ్ లు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**- ప్రజలు తమ సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్లు ఫిర్యాదు చేయవచ్చు**

సంగారెడ్డి ప్రతినిధి,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , నూతన ఆహార భద్రత కార్డుల మంజూరు లో సమస్యల ఫిర్యాదు కోసం సంగారెడ్డి కలెక్టరేట్లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం జనవరి 26 నుండి చేపట్టనున్న నాలుగు ప్రతిష్టాత్మక పథకాల కు సంబంధించిన సర్వే పిర్యాదులు , అభ్యంతరాలకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 08455-272233 ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సులభంగా సేవలు అందించడానికి ఈ నెంబర్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు . పిర్యాదుదారులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ నెంబర్కు ఫోన్ చేయడం ద్వారా తమ సమస్యలను తెలియజేయవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ 08455-272233 ద్వారా ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం పొందే అవకాశముందని కలెక్టర్ వివరించారు. టోల్ ఫ్రీ నెంబర్ వినియోగించుకొని ప్రజలు ప్రభుత్వ సేవలను సులభతరంగా పొందవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు.



## క్రీడలలో గెలుపు ఓటమిలు సహజం

**- నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు విజయ్ పాల్ రెడ్డి**



నారాయణఖేడ్,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : క్రీడలలో గెలుపోటములు సహజమని ఎవరు కూడా దానికి సీరియస్ గా తీసుకోవద్దని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు విజయపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని తహసిల్దార్ మైదానంలో మోడీ కప్ సీజన్ 2 లో క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా గెలుపొందిన క్రీడాకారులను బహుమతులను ప్రధాన చేశారు. మొదటి బహుమతి గాను రూ .55555 రెండవ బహుమతి రూ.25555 అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులు స్నేహపూర్వకంగా క్రీడలు ఆడాలి , క్రీడలలో గెలుపు ఓటములు సహజమని గెలిస్తే పొంగిపోవద్దని ఓటమిపాలైతే కృంగిపోద్దని అన్నారు. క్రీడలు ఆడడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యం ఎంతో అవసరమని వారన్నారు. క్రీడల్లో గెలుపొందిన మొదటి విజేతగా నిలిచిన బిఎస్ వీర్ శెట్టి టీంమ్ నీ మరియు రెండో బహుమతి నిలిచిన వినయ్ టీంమ్ ని సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్, స్థానిక ఎస్సై శ్రీశైలం, బిజెపి సీనియర్ నాయకులు అరుణ్ రాజ్ శేరికార్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిఎస్ విరిశెట్టి. కౌన్సిలర్లు సద్దాం, మాజీ ఎంపీటీసీ ముజామిల్, న్యాయవాది బసవరాజ్, పతీరీ రామకృష్ణ, విలాస్ రావు, కాంగ్రెస్ యువ నాయకులు బియస్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్క వాహనదారులు నియమాలను పాటించాలి




జహీరాబాద్,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం 65వ నెంబర్ జాతీయ రహదారి పక్కన మహీంద్రా అండ్ మహీంద్ర ప్యాక్టరి వద్ద గురువారం సాయంత్రం 36వ జాతీయ రోడ్డు భద్రత మసోత్సవా బాగంగా దెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది మహీంద్ర అండ్ మహీంద్రా ప్యాక్టరి సిబ్బందికి రోడ్డు భద్రత అవగాహన కల్పించారు. కరపత్రాలు ఇస్తూ ప్రతిఒక్కరూ ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని చూచించరు. వాహనలు జాతీయ రహదారిపై ఎలాంటి ప్రమాదలు, వాహనాల మరమ్మతులు ఉంటే ఎన్ఏహెఏఐ హెల్ప్ లైన్ నెంబర్ 1033 కాల్ చేసి వారి సహాయం పొందవచ్చు అని చూచించరు. ఈ కార్యక్రమంలో దెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది మరియు మహీంద్రా అండ్ మహీంద్ర ప్యాక్టరి సిబ్బంది పాల్గొన్నారు.

## బావిలో శవమై తేలిన బాలిక మృతి దేహం

**- కుటుంబములో చోటు చేసుకున్న విషాద ఛాయలు**

**- మృతి పట్ల పలు అనుమానాలు**



రాయికోడ్,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : రాయికోడ్ మండల కేంద్రం లోని సంగాపూర్ గ్రామములో విషాద ఛాయలు చోటు చేసుకున్నాయి.గత వారం రోజుల నుంచి సంగాపూర్ గ్రామానికి చెందిన వైష్ణవి (10) అనే బాలిక కనబడకుండా పోయింది.గురువారం సంగపూర్ ఊరబావిలో బాలిక శవమై తేలడంతో అక్కడున్న స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీస్ లు ఘటన స్థలానికి చేరుకుని బావిలో నుండి పోలీసులు శవాన్ని వెలికి తీయగా వైష్ణవి గా గుర్తించారు.అనంతరం పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బాలిక బావిలో పడి మృతి చెందడంతో ముఖమంత కుళ్ళిపోయి గుర్తు పట్టలేనంతగా మారిపోయిందన్నారు. పోస్టుమార్టం రిపోర్ట్ ద్వారా విచారణ చేపట్టి నిందుతులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

## రైతు భరోసా పథకం అమలు కోసం ప్రజలు సహకరించాలి

జహీరాబాద్,జనవరి 16 ( పెన్ గన్ న్యూస్ ) : రైతు భరోసా పథకం అమలులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాగుకు యోగ్యం కానీ భూముల గుర్తింపు కొరకు వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూ శాఖ సిబ్బంది గ్రామాల్లో పర్యటిస్తూ సాగుకు యోగ్యం కానీ నివాస గృహాలు వెంచర్లు లేఅవుట్లు రాళ్లు రప్పలు, కొండలు గల భూములను గుర్తించి ప్రభుత్వానికి నివేదిస్తారు సాగుకు యోగ్యమైన భూముల పట్లదారులకు మాత్రమే రైతు భరోసా పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం మేరకు ఈ యొక్క కార్యక్రమాన్ని వారం రోజులపాటు నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ రెవెన్యూ అధికారి మండల రెవెన్యూ అధికారి వ్యవసాయ డివిజన్ అధికారి మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారులు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సర్వేయర్లు పాల్గొంటున్నారు రైతులు అధికారులకు తాము సాగు చేసే భూములను దగ్గరుండి చూయిస్తూ సహకరించారు.

